క్లుప్తంగా

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

వేములపల్లి : అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతున్న రెండు ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ నర్సింహారావు శుక్రవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం అదే గ్రామానికి చెందిన పజ్జూరి చక్రవర్తి, ఉత్తెర్ల సాయికుమార్‌లు తమ ట్రాక్టర్ల ద్వారా రావులపెంట గ్రామ శివారులోని మూసీవాగు నుంచి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తుండగా గ్రామ శివారులో పట్టుకున్నామన్నారు. ఈమేరకు ట్రాక్టర్లను స్టేషన్‌కు తరలించి యజమానులతోపాటు ట్రాక్టర్లపై కేసులు నమోదు చేశామన్నారు.

కేంద్ర పథకాల ఖర్చుల వివరాలు అందించాలి



ఎంపీడీఓకు వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

మిర్యాలగూడ : మండల పరిధిలోని 46 గ్రామ పంచాయతీల్లో కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న మరుగుదొడ్ల నిర్మాణం, డంపింగ్‌యార్డులు, నర్సరీల పెంపకానికి అయ్యే నిధుల మొత్తం ఖర్చులు సక్రమంగా తెలియజేయాలని గిరిజన మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి డి.రాజశేఖర్, దళిత మోర్చా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పరంగి శ్యామ్‌కుమార్‌లు కోరారు. శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ గార్లపాటి జ్యోతిలక్ష్మికి వినతిపత్రం అందజేసి మాట్లాడారు ఈ కార్యక్రమంలో బీజేపీ మండల కార్యదర్శి మెరావత్ విజయ్, మండల ఉపాధ్యక్షుడు డి.రమేష్‌నాయక్, బాలునాయక్, సుబ్రహ్మణ్యం, ప్రసాద్ నాయక్, లింగనాయక్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఎమ్మెల్సీ పరామర్శ

పెద్దవూర : మండలంలోని బట్టుగూడెం గ్రామ సర్పంచ్ చామకూరి చినలింగారెడ్డి మాతృమూర్తి చామకూరి రాములమ్మ శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి బట్టుగూడెం గ్రామానికి వెళ్లి రాములమ్మ మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట పెద్దవూర, తిరుమలగిరి, అనుముల ఎంపీపీలు చెన్ను అనురాధసుందర్‌రెడ్డి, ఎంపీపీ ఆంగోతు భగవాన్‌నాయక్, సుమతిపురుషోత్తం, పెద్దవూర సర్పంచ్ నడ్డి లింగయ్య, నాయకులు వెంకటేశ్వర్లు, మాజీ పీఏసీఎస్ చైర్మన్ కంచర్ల సత్యనారాయణరెడ్డి, లక్క లింగారెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప మండల పూజ



స్వామివారికి అభిషేకం చేస్తున్న మాలాధారులు

దేవరకొండ : దేవరకొండ పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో 37వ మండల పూజ మహోత్సవం శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. పట్టణానికి చెందిన అయ్యప్ప మాలాధారులతో పాటు నియోజకవర్గంలోని అయ్యప్ప, ఆంజనేయ మాలాధారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ పూజా కార్యక్రమానికి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ , మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్‌లు వేర్వేరుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు, ఆంజనేయ స్వామి మాలాధారలు పాల్గొన్నారు.

బాలునాయక్‌కు మంత్రి పదవి ఇవ్వాలి

డిండి : దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్‌కు మంత్రి పదవి ఇవ్వాలని యువజన కాంగ్రెస్ మండలాధ్యక్షుడు జంగా గిరీష్ యాదవ్ శుక్రవారం ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా అన్ని రంగాల్లో వెనుకబడి దేవరకొండ నియోజకవర్గ గిరిజన ప్రాంతాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లడానికి ఎమ్మెల్యేకు మంత్రి పదవి ఇవ్వాలని కోరారు.

కల్యాణ లక్ష్మి చెక్కు అందజేత

చింతపల్లి : మండల పరిధిలోని వెంకటంపేట గ్రామానికి చెందిన కొన్‌రెడ్డి రామలింగం కుమార్తెకు మంజూరైన కల్యాణ లక్ష్మి చెక్కును ఎంపీపీ భవాని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాయితి జితేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ దాసరి శ్రీనివాస్‌యాదవ్, డిప్యూటీ తహసీల్దార్ అర్షద్, ఆర్ఐ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

హార్మోన్ల సమతుల్యతపై అవగాహన ఉండాలి

నల్లగొండ రూరల్: హార్మోన్ల సమతుల్యతపై విద్యార్థినులకు అవగాహన ఉండాలని డైటీషియన్ రుమానా కౌసర్ అన్నారు. శుక్రవారం నల్లగొండ పట్టణంలోని మిర్యాలగూడ రోడ్‌లో ఉన్న మైనార్టీ ఇంటర్ గురుకుల బాలికల కళాశాలలో విద్యార్థినులకు హార్మోన్ల సమతులత్యపై అవగాహన కల్పించారు.

క్రమబద్ధీకరణకు మోక్షమెప్పుడో!

- ఎనిమిదేళ్లుగా ఎదురుచూస్తున్న దరఖాస్తుదారులు
- డీడీలు తీసి తహసీల్దార్‌కు అందజేసిన లబ్ధిదారులు
- త్వరగా పట్టాలు ఇవ్వాలని వేడుకోలు



క్రమబద్ధీకరణ కావాల్సిన దుకాణాలివే

డిండి : మండల కేంద్రంలో దాదాపు 40 ఏళ్ల నుంచి ప్రభుత్వ స్థలంలో నివాసముంటున్న నిరుపేదలందరికీ 58, 59జీఓ కింద క్రమబద్ధీకరణ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ఇస్తామన్న పట్టాల కోసం 8ఏళ్లుగా లబ్ధిదారులు ఎదురుచూస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన 2014సంవత్సరంలో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం దాదాపు 30ఏళ్ల నుంచి ప్రభుత్వం స్థలంలో నివాసముంటున్న నిరుపేదలందరికీ ఆ జీఓ కింద క్రమబద్ధీకరణ చేసి పట్టాల ఇస్తామని ప్రకటించింది. వారు నివాసముంటున్న స్థలంలో ఎన్ని గజాలుంటుందో ప్రభుత్వం నిర్ణయించిన రేటుకు సరిపడా డబ్బులు డీడీ తీయాని ప్రభుత్వం సూచించింది. దీంతో డిండి మండల కేంద్రంలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న ప్రభుత్వ స్థలంలో నివాసుముంటున్న స్థలానికి(గజాలలో) ప్రభుత్వం నిర్ణయించిన రేటు ప్రకారం స్థానిక తహసీల్దార్ పేరు మీద 80మంది చిరువ్యాపారస్తులు కలిసి తీసిన మొత్తం రూ.16లక్షలు, దరఖాస్తు ఫారాలను సంబంధిత అధికారులు అందజేశారు. కానీ దరఖాస్తు చేసుకుని ఏనిమిదేళ్లు కావొస్తున్నా, క్రమబద్ధీకరణ పట్టాల కోసం ఎదురుచూపులు తప్పడం లేదని లబ్ధిదారులు వాపోతున్నారు.

నిబంధనల పేరుతో..

మండల కేంద్రంలోని నిరుపేద కుటుంబానికి చెందిన పలువురు క్రమబద్ధీకరణ పట్టాల కోసం ప్రభుత్వ నిబంధనల ప్రకారం దరఖాస్తు చేసుకున్నారు. ఏడాది కింద పరిశీలనకు వచ్చి సంబంధిత అధికారులు ప్రస్తుతం నివాసముంటున్న స్థలం ఇతర శాఖ పరిధిలో ఉందని గుర్తించి ఆ నివేదికను పై ఉన్నతాధికారులకు పంపించారు. దీంతో డిండి పట్టణానికి చెందిన 80దరఖాస్తులను తిరస్కరించినట్లు స్థానిక రెవెన్యూ అధికారులు పేర్కొంటున్నారు. మండలంలో క్రమబద్ధీకరణ కోసం వచ్చిన దరఖాస్తులలో మండలంలోని ప్రతాప్‌నగర్ గ్రామంలోని ఒక్క దరఖాస్తుకు మాత్రమే ప్రభుత్వం నుంచి పట్టా మంజూరైందని తహసీల్దా తెలిపారు.

అధికారుల తప్పిదంతో..

2009 సంవత్సరంలో మండల కేంద్రంలో ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమవుతుందని జిల్లా ఉన్నతాధికారులు చేసిన తప్పుడు సమాచారం మేరకు అప్పటి జిల్లా ఉన్నతాధికారులు 40ఏళ్ల నుంచి ప్రస్తుతం వరకు తాము నివాసం ఉంటున్న స్థలంతో పాటు డిండికి చెందిన కొంత మంది రైతుల వ్యవసాయ భూమలు ప్రభుత్వ ఇతర శాఖ(ఇరిగేషన్) పేరు మీదకు మారాయని పలువురు స్థానికులు వాపోతున్నారు. ఈ క్రమంలోనే తాము నివాసముంటున్న స్థలం ప్రభుత్వానిదా లేక ఇతర శాఖకు సంబంధించినదా అనే క్లారిటీ లేకుండానే క్రమబద్ధీకరణ దరఖాస్తులు రిజక్ట్ చేశారని లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టికెళ్లి నిరుపేదలకు పట్టాల అందజేయాలని కోరుతున్నారు.

అప్పులు చేసి డీడీ తీశాం



40ఏళ్ల నుంచి మండల కేంద్రంలోని ప్రభుత్వం స్థలంలోనే నివాసముంటున్నం. ప్రభుత్వం ప్రకటనతో తహసీల్దార్ పేరు మీద డీడీలు తీశాం . కానీ పట్టాలు జారీ చేసే విషయంలో ఇప్పటి వరకు ఎవరూ పట్టించుకోవడం లేదు. ఇంకా ఎన్ని రోజులు ఎదురు చూడాలో అర్థం కావడం లేదు.

– బల్మూరి చిన్నమ్మ, డిండి

పట్టాలు మంజూరు చేయాలి



నిరుపేద కుటుంబాలకు చెందిన వారు చిన్న చిన్నడబ్బాలను ఏర్పాటుచేసుకోని అందులోనే జీవనం గడుపుతున్నారు. ప్రభుత్వం క్రమబద్ధీకరణ చేస్తామనడంతో ఆశతో డీడీలు కట్టారు. ఇప్పటి వరకు దాని ఎలాంటి స్పష్టమైన వైఖరి ప్రకటించడం లేదు. నూతన ప్రభుత్వం స్పందించి పట్టాలు అందజేయాలి.

– బాధమోని శ్రీనివాస్‌గౌడ్,

ఇతర శాఖ స్థలం కావడంతో



మండలంలో క్రమబద్ధీకరణ పట్టాల కోసం చేసుకున్న దరఖాస్తులను పరిశీలించాం. ఆ దరఖాస్తుదారులు నివాసముంటున్న స్థలం ఇతర శాఖలకు సంబంధించిన స్థలం. దీంతో నిబంధనల మేరకు ఆ దరఖాస్తులు రిజక్ట్ చేశాం.

– ఎస్. తిరుపతయ్య, తహసీల్దార్

పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్



కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్

పెద్దఅడిశర్లపల్లి : ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. శుక్రవారం దేవరకొండ పట్టణంలో నియోజకవర్గంలో మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం పాటుపడుతుందన్నారు. రానున్న రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, ఆర్డీఓ శ్రీరాములు, జెడ్పీటీసీ అలుగుబెల్లి శోభారాణిఏవిరెడ్డి, ఎంపీపీ జాన్‌యాదవ్, పీఏసీఎస్ చైర్మన్ జాల నర్సింహారెడ్డి, తహసీల్దార్ కిరణ్, వేణుధర్‌రెడ్డి పాల్గొన్నారు.

సేవాలాల్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలి



మాట్లాడుతున్న గిరిజన సంఘం నాయకులు

మిర్యాలగూడ టౌన్ : సేవాలాల్ జయంతి ఫిబ్రవరి 15న ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని బంజారా ఉద్యోగుల సంఘం నాయకులు కోరారు. శుక్రవారం స్థానిక సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా బంజారాలు అతి పవిత్రంగా జరుపుకునే సేవాలాల్ పండుగను భారీ ఎత్తున పాల్గొనేందుకు సెలవు దినంగా పాటించాలన్నారు. ఈ విషయంపై స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు మాలోతు దశరథనాయక్, కౌన్సిలర్ లావూరి రవినాయక్, బంజారా సంఘం జిల్లా నాయకులు మాన్యానాయక్, సేవాలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు ధీరావత్ మోహన్‌నాయక్, ఆజ్మీరా రాంబాబు, లావూరి శ్రీను తదితరులున్నారు.

సైదయ్య మృతి బీఆర్ఎస్‌కు తీరని లోటు

చింతపల్లి : మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సిద్దె సైదయ్య మృతి పార్టీకి తీరని లోటని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీకి సైదయ్య చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నట్వ గిరిధర్, శేఖర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, చంద్రశేఖర్, రంజాన్ పాల్గొన్నారు.

ఎంపీల సస్పెన్షన్ ప్రజాస్వామ్యానికి చీకటి రోజు



మాట్లాడుతున్న జూలకంటి రంగారెడ్డి



నిరసన వ్యక్తం చేస్తున్న ఎంసీపీఐ యూ నాయకులు

మిర్యాలగూడ అర్బన్ : కేంద్ర ప్రభుత్వం లోక్‌సభ, రాజ్యసభలో ప్రతిపక్ష పార్టీ ఎంపీలను 146మందిని సస్పెండ్ చేయడం దారుణమని, ఈ సంఘటన ప్రజాస్వామ్యానికి చీకటి రోజులు అని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విదానాలపై పట్టణంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీజేపీ ఎంపీ ఇచ్చిన పాసులతో పార్లమెంట్‌లోకి జొరబడి పొగబాంబు ఏసి దేశం మొత్తం విస్తుపోయేలా ఘటన జరిగిందని , దీన్ని వ్యతిరేకిస్తూ సమగ్ర దర్యాప్తు జరపాలని, భద్రత కల్పించాలని ఇండియా కూటమి సభ్యులు కాంగ్రెస్ , వామపక్షాలు ఇతర పార్టీల సభ్యులు ప్రశ్నించినందుకు సభ్యులను సస్పెండ్ చేయడం దారుణమన్నారు. పార్లమెంట్‌లోకి వెళ్లడానికి పాసులు ఇచ్చిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. ఈ ఘటనకు బాద్యుడైన బీజేపీ ఎంపీ సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నియంతృత్వ పోకడలు ప్రజా స్వామ్యానికి మంచిది కాదని సీపీఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, నాయకులు రవినాయక్, మల్లు గౌతంరెడ్డి, పాండు, వరలక్ష్మి, రామ్మూర్తి, సైదులు, అరుణ, పూలమ్మ, దేశీరాం, రామకృష్ణ, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎంసీపీఐ యూ ఆధ్వర్యంలో నిరసన

పార్లమెంట్‌లో ప్రతిపక్ష ఎంపీలను సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ ఎంసీపీఐ యూ ఆధ్వరంయో శుక్రవారం పట్టణంలోని వై జంక్షన్‌లో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వస్కుల మట్టయ్య మాట్లాడుతూ దేశ భద్రతను కాపాడాలని ఎంపీలు కోరడంతో అప్రజాస్వామికంగా ప్రతిపక్ష సభ్యులను సస్పెండ్ చేయడం దారుణమని ప్రజాస్వామ్య స్పూర్తికి విరుద్ధమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోతుగంటి కాశి, భరత్, జ్యోతి, లచ్చయ్య, సాలమ్మ, అనసూర్య, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎంపీపీకి ఎమ్మెల్యే పరామర్శ

నిడమనూరు : మండలంలోని శాఖాపురంకు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీపీ చేకూరి హన్మంతరావును ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి శుక్రవారం సాయంత్రం పరామర్శించారు. చేకూరి హన్మంతరావు కొన్ని రోజులుగా అనారోగ్యంతో ఇబ్బంది పడుతూ హైదరాబాద్‌లో చికిత్స తీసుకుని రెండు రోజుల క్రితం శాఖపురంకు వచ్చాడు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి శాఖాపురంకు వెళ్లి ఆయనను పరామర్శించారు. ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నం చిన వీరయ్య, కుందూరు లక్ష్మారెడ్డి, బొల్లం శ్రీనివాస్ యాదవ్, యూత్ నాయకుడు పగిల్ల శివ , తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన టీజేఎస్ నేతలు



ఎమ్మెల్యేకు పూలమొక్క అందజేస్తున్న నేతలు

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ ఎమ్మెల్యేగా గెలుపొందిన బత్తుల లక్ష్మారెడ్డిని తెలంగాణ జన సమితి నియోజకవర్గ ఇన్‌చార్జ్ క్రాంతికుమార్ ఆధ్వర్యంలో ఆ సంఘం నేతలు శుక్రవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఆ పార్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి వీరు నాయక్, జానయ్య, రాంబాబునాయక్ ఉన్నారు.

శ్రీనివాస రామానుజన్‌కు నివాళి



మిర్యాలగూడ : యాద్గార్‌పల్లి పాఠశాలలో ముగ్గులు వేసిన విద్యార్థినులు



హాలియా : రామానుజన్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



కొండమల్లేపల్లి : రామానుజన్ చిత్రపటం ఎదుట నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

హాలియా : అద్భుత మేధాశక్తితో యావత్ ప్రపంచాన్ని అబ్బురపరచిన శ్రీనివాస అయ్యంగార్ రామానుజన్ గణిత మార్గదర్శకుడని పేరూర్ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కొల్లోజు సాయిశ్రీ అన్నారు. గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ 136వ జయంతి వేడుకలను శుక్రవారం అనుముల మండలంలోని పేరూర్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. అలాగే పట్టణంలోని లక్ష్య స్కూల్‌లో రామానుజన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల డైరెక్టర్ సతీశ్ రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళుర్పించారు. అనంతరం విద్యార్థులు గణిత ఆకారంలో కూర్చుకొని గణితం గొప్పతనాన్ని, ప్రయోజనాలను తెలియజేశారు. ఆయా కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు స్వర్ణలత, లక్ష్య పాఠశాల చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, డైరెక్టర్ విజయభాస్కర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

జీవితంలో గణితం ఎంతో ముఖ్యం

మిర్యాలగూడ టౌన్ : స్థానిక బకల్‌వాడీ జెడ్పీహెచ్ఎస్‌లో గణిత ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో గణిత దినోత్సవాన్ని శుక్రువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ముగ్గుల పోటీలు నిర్వహించారు. అలాగే ఆదిత్య పాఠశాలలో గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు పద్మావతి, చిన్నయ్య, బారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, సీహెచ్ వెంకటేశం, కె. శ్రీనివాస్, సైకిలాబ్‌నాయక్‌లు, కరస్పాండెంట్ అమరేందర్ రెడ్డి, వైస్‌ప్రిన్సిపాల్ అనిత . పాల్గొన్నారు.

విద్యార్థులు అన్ని రంగాలో ప్రతిభ కనబర్చాలి

మిర్యాలగూడ : విద్యార్థులు చిన్నతనం నుంచే అన్ని రంగాల్లో ప్రతిభ కనబరిచేలా మెళకువలు నేర్చుకోవాలని ఎన్‌బీఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ అన్నారు. శుక్రవారం పట్టణంలోని శివాని పాఠశాలలో జాతీయ గణిత శాస్త్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. అలాగే మిర్యాలగూడ మండలంలోని యాద్గార్‌పల్లి జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో రామానుజన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కుందూరు వీరకోటిరెడ్డి, దామరచర్ల జెడ్పీటీసీ ఆంగోతు లలితహాతీరాంనాయక్, పెద్ద కోటిరెడ్డి, ఎంఈఓ బాలాజీనాయక్, పాఠశాల యాజమాన్యం కుందూరు శ్యాంసుందర్‌రెడ్డి, కుందూరు శ్రీనివాస్‌రెడ్డి, యాద్గార్‌పల్లి పాఠశాల హెచ్ఎం లావూరి బాలు, ఉపాధ్యాయులు నర్సిరెడ్డి, శ్రీశైలం , సయ్యద్‌బాబా, తనీష్‌కుమార్, ప్రశాంతి, శైలజ, ఇందిరా, మహేశ్వర్, శ్రీనివాస్‌చారి పాల్గొన్నారు.

డిండి: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో గణిత దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామానుజన్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. మండల కేంద్రంలోని నరసింహారావు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గణిత అధ్యాపకుడు ఈటూరి సుధీర్‌కుమార్ మాట్లాడుతూ రామానుజన్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంతోష్‌కుమార్, కృష్ణయ్య, పాండురంగయ్య,ఆంజనేయులు,రేద్యా, పుష్పగిరి,సురేష్ పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో శుక్రవారం గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణిత మేధావి శ్రీనవాసరామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం చెరుపల్లి శ్రీనివాసులు, ఉపాధ్యాయులు శ్రీపతిరావు, ఏబీనైజర్, లక్ష్మయ్య, నాగేంద్రమ్మ, కొర్ర లోక్యానాయక్, శ్రీనయ్య, జగదీష్, దేవకుమార్, అశోక్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, అక్కిరెడ్డి చంద్రయ్య, నరసింహ, అశోక్‌కుమార్, నరసింహచారి, సరస్వతి, మంజుల, నల్ల నరసింహ, దయాకర్ పాల్గొన్నారు.

నాగార్జునసాగర్: అపారమైన మేధస్సుతో భారత దేశపు కీర్తిని ప్రపంచ గణితశిఖరాలపై ఎగురవేసిన మహాగణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని గణిత దినోత్సవంగా జరుపుంకుటారు.స్థానిక మహాత్మాజ్యోతిబాపూలే తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల గురుకుల విద్యాలయంలో శుక్రవారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ విద్యాలయం రజినీకాంత్ పాల్గొన్నారు.

గుర్రంపోడు : మండలంలోని పలు ఉన్నత పాఠశాలల్లో గణిత దినోత్సవం సందర్భంగా శ్రీనివాస రామనుజన్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విద్యార్థులకు గణిత పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పిట్టలగూడెం జెడ్పీహెచ్ఎస్ టీచర్లు వై.మంజుల, కె. యాదగిరిరెడ్డి, వీరస్వామి, శ్రీనివాస్, పీడీ విజయపాల్, రేఖ పాల్గొన్నారు.

పెద్దవూర : గణిత మాంత్రికుడు శ్రీనివాస రామానుజన్ జయంతిని శుక్రవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో మ్యాథ్స్ 1729 ఆకారంలోని అక్షరాలతో విద్యార్థులు కూర్చున్నారు. జ్యామెట్రిక్, పెన్నులు, పెన్సిళ్లతో గణిత నమూనాను తయారు చేశారు. పాఠశాలలో రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గణిత ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం. డి.బాలోజీ, వసతి గృహ సంక్షేమ అధికారి కె.బాలకృష్ణ, ఉపాధ్యాయులు కూన్‌రెడ్డి రాంరెడ్డి, కృష్ణ, షబ్బీర్, సురేందర్, సైదులు, సంధ్య, శాంతి, షాహీన్‌బేగం, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

ఏసుక్రీస్తు మార్గాన్ని అనుసరించాలి



హాలియా : కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ కోటిరెడ్డి



పెద్దఅడిశర్లపల్లి : క్రిస్టియన్లకు దుస్తులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే నేనావత్



మిర్యాలగూడ : క్రైస్తవులకు దుస్తులు అందజేస్తున్న ఆర్డీఓ చెన్నయ్య

హాలియా : ఏసుక్రీస్తు చూపిన మార్గాన్ని అనుసరించాలని సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డిలు అన్నారు. క్రిస్మస్ వేడుకల సందర్భంగా శుక్రవారం పట్టనంలోని లక్ష్మీ నరసింహా గార్డెన్స్‌లో నియోజకవర్గ స్థాయి క్రైస్తవ నిరుపేదలకు ప్రభుత్వం తరపున దుస్తులను వారు పంపిణీ చేశారు. ముందుగా పాస్టర్లు ప్రార్థనలు చేశారు. అనంతరం వారు సెమీ క్రిస్మస్ కేక్ కట్ చేసి పలువురికి పంచి పెట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్, పీడీ రాజ్‌కుమార్, జెడ్పీవైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, త్రిపురారం జెడ్పీటీసీ ధనావత్ భారతీభాస్కర్‌నాయక్, అనుముల, తిరుమలగిరి(సాగర్), త్రిపురారం, పెద్దవూర మండలాల ఎంపీపీలు పేర్ల సుమతిపురుషోత్తం, ఆంగోతు భగవాన్‌నాయక్, అనుముల పాండమ్మ శ్రీనివాస్‌రెడ్డి, చెన్ను అనురాధ సుందర్‌రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సమాజంలో అన్ని వర్గాలకు సముచిత గౌరవం

పెద్దఅడిశర్లపల్లి : సమాజంలో అన్ని వర్గాలకు సముచిత గౌరవం ఇవ్వాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తుందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. శుక్రవారం పట్టణంలో పేద క్రిస్టియన్లకు ఆయన దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కులమతాలకు అతీతంగా పేదలందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీరాములు, మున్సిపల్ చైర్మన్ నర్సింహ, ఎంపీపీలు జాన్‌యాదవ్, పార్వతీచందునాయక్, జెడ్పీటీసీ శోభారాణిఏవిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నర్సింహారెడ్డి, వెంకటయ్య, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పేద క్రైస్తవులను ప్రభుత్వం ఆదుకుంటుంది

మిర్యాలగూడ : రాష్ట్రంలోని పేద క్రైస్తవులను ప్రభుత్వం ఆదుకుంటుందని ఆర్డీఓ చెన్నయ్య అన్నారు. క్రిస్మస్ సందర్భంగా శుక్రవారం పట్టణంలోని ఏఆర్‌సీ ఫంక్షన్‌హాల్‌లో నియోజకవర్గంలోని పేద క్రైస్తవులకు విందు ఏర్పాటు చేసి అనంతరం దుస్తులను అందజేసి మాట్లాడారు. క్రైస్తవులందరికీ ఆయన క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు మోసిన్‌అలీ, ఎంపీపీలు నందిని, సునీత, తహసీల్దార్ హరిబాబు, ఆయా మండలాల అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు నూకల వేణుగోపాల్‌రెడ్డి, దోసపాటి శ్రీనివాస్ తోపాటు ఆయా పార్టీల నాయకులు, క్రైస్తవ మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా రైస్ మిల్లర్స్ అధ్యక్షుడికి మాతృవియోగం



రాములమ్మ మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ కోటిరెడ్డి

హాలియా : నల్లగొండ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చిట్టిప్రోలు యాదగిరి తల్లి రాములమ్మ(80) అనారోగ్యంతో శుక్రవారం ఉదయం మృతి చెందింది. విషయం తెలుసుకున్న సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే నోముల భగత్, బీజేపీ రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్ యాదవ్ పట్టణంలోని బాధిత నివాసానికి వెళ్లి యాదగిరి పరామర్శించారు. బాధిత కుటుంబ సభ్యులకు వార తమ ప్రగాఢ సంతాపం తెలిపారు. పరామర్శించిన వారిలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీపీలు పేర్ల సుమతిపురుషోత్తం, ఆంగోతు భగవాన్‌నాయక్, చెన్ను అనురాధ సుందర్‌రెడ్డి, నిడమనూరు మార్కెట్ చైర్మన్ చంద్రారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, కౌన్సిలర్లు చింతల చంద్రారెడ్డి, వర్ర వెంకట్‌రెడ్డి, వెంకటయ్య, ప్రసాద్ నాయక్, న్నెపాక శ్రీనివాస్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీల్లో సెయింట్ జోసెఫ్ విద్యార్థుల ప్రతిభ

నాగార్జునసాగర్ : ఈనెల 19, 20, 21 తేదీల్లో రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం గురుకుల విద్యాపీట్‌లో నిర్వహించిన నెట్‌బాల్ రాష్ట్రస్థాయి అండర్17 పాఠశాలల(ఎస్‌జీఎఫ్) క్రీడపోటీల్లో నల్లగొండ జిల్లా తరపున ఆడిన నాగార్జునసాగర్ సెయింట్ జోసెఫ్ పాఠశాల విద్యార్థులు విజయం సాధించారు. బాలికలు ద్వితీయ స్థానంలో నిలువగా బాలురు తృతీయ స్థానంలో నిలిచారు. వీరిని శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిస్టర్ అన్నమ్మ, సుపీరియర్ సిస్టర్ బాల ట్రీజ, సిస్టర్ క్లారా, పీఈటీ కిరణ్, ఉపాధ్యాయులు అభినందించారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

పెద్దవూర : మండలంలోని పులిచర్ల జెడ్పీహెచ్ఎస్‌కు చెందిన గుండాల నిహారిక కబడ్డీ పోటీలకు ఎంపికైె నట్లు హెచ్ఎం సుదర్శన్ శుక్రవారం తెలిపారు. దేవరకొండలో నిర్వహించిన జోనల్ స్థాయి అండర్-14 బాలికల విభాగంలో కబడ్డీ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనపర్చి తమ జట్టు ప్రథమ బహుమతి సాధించటంతో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా నిహారికను పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు లచ్చయ్యతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.